కాపలా ఉండాల్సిన వ్యక్తే.. కన్నం వేశాడు

వివరాలు వెల్లడిస్తున్న పోలీసులు

వనస్థలిపురం, జూలై 25: ఆ సంస్థకు కాపలా ఉంటానని ఉద్యోగంలో చేరిన ఓ వ్యక్తి దొంగగా మారాడు. ఎవరూ లేని సమయంలో చోరీ చేసి బీహార్‌కు పారిపోయాడు. కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడిని అరెస్టు చేశారు. ఈ ఘటన వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. బీహార్ రాష్ట్రానికి చెందిన మితిలేశ్ కుమార్ కొంత కాలంగా వైదేహినగర్‌లోని నారాయణ స్కూల్లో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్నాడు. గత నెల 11న అర్ధరాత్రి ఎవరూ లేని సమయంలో స్కూల్లోని బీరువా తాళం పగులగొట్టి, అందులో ఉన్న రూ.6.20 లక్షల నగదు చోరీ చేశాడు. ఆ డబ్బు తీసుకుని బీహార్‌కు పారిపోయాడు. ఈ ఘటనపై స్కూల్ యాజమాన్యం 12న పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేపట్టారు. నిందితుడు బీహార్‌కు పారిపోయినట్టు గుర్తించారు. ప్రత్యేక బృందాన్ని అక్కడికి పంపి అరెస్టు చేసి తీసుకువచ్చారు. నిందితుడి వద్ద నుంచి నగదును రికవరీ చేసి గురువారం రిమాండ్‌కు తరలించారు.

यूनियन बैंक ऑफ इंडिया | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
भारत सरकार का उपक्रम | భారత ప్రభుత్వ రంగ సంస్థ

దమ్మాయిగూడ శాఖ (15721)
8-57, దమ్మాయిగూడ క్రాస్ రోడ్స్, దమ్మాయిగూడ, హైదరాబాద్, తెలంగాణ-500083

SARFAESI చట్టం, 2002 క్రింద ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)కు నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.

1. **శ్రీ గూడూరు కృష్ణా రెడ్డి,** ఇం.నెం.5-26, భవాని నగర్ కాలనీ, నాగారం, హైదరాబాద్, తెలంగాణ-500083, 2. **శ్రీ గూడూరు రాంచంద్రా రెడ్డి,** ఇం.నెం.5-26, భవాని నగర్ కాలనీ, నాగారం, హైదరాబాద్, తెలంగాణ-500083 (రుణగ్రహీతలు) నుండి సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, దమ్మాయిగూడ శాఖ**కు బకాయి కాంట్రాక్చువల్ రేట్ వంతున వడ్డీ మరియు ఇతర చార్జీలతో సహా **31-05-2024** నాటికి **రూ. 3,71,382.23** (మూడు లక్షల డెబ్బయి ఒక్క వేల మూడు వందల ఎనభై రెండు రూపాయల ఇరవై మూడు పైసలు మాత్రమే)లను రాబట్టుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టబడిన/చార్జ్ చేయబడిన, **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, దమ్మాయిగూడ శాఖ** (సెక్యూర్డ్ క్రెడిటార్) యొక్క అధీకృత అధికారిచే స్వాధీనం చేసుకోబడిన దిగువ వివరించిన స్థిరాస్తి **''ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా'' మరియు ''అక్కడ ఏమున్నదో అదే''** ప్రాతిపదికన **29-08-2024**న విక్రయించబడుతుందని ముఖ్యంగా రుణగ్రహీత/లు మరియు హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది. వేలం కొరకు ఆస్తి వివరణ, రిజర్వు ధర, బయానా, వేలం తేది మరియు సమయం వివరాలు దిగువ ఇవ్వబడినవి:

ఆస్తి వివరణ: రంగారెడ్డి జిల్లా, ఎస్ఆర్ఓ కీసర పరిధిలో, రంగారెడ్డి జిల్లా, కీసర మండలం, నాగారం గ్రామం మరియు గ్రామ పంచాయతీ వద్ద గల, సర్వే నెం.623లో 300.0 చ.గజాలు లేదా 250.8 చ.మీటర్లు విస్తీర్ణపు ప్లాట్ నెం.17పై నివాస భవనం కలిగిన ఆస్తి యావత్తు, సరిహద్దులు: ఉత్తరం: 25'వెడల్పు రోడ్, దక్షిణం: ప్లాట్ నెం.14, తూర్పు: 30' వెడల్పు రోడ్, పడమర: ప్లాట్ నెం.16.

రిజర్వు ధర : రూ. 1,50,00,000/- **బయానా : రూ.15,00,000/-**

ఇ-వేలం తేది మరియు సమయం: 29-08-2024న మ॥ 12.00 గం. నుండి సా॥ 05.00 గం. వరకు

బయానా మొత్తం దాఖలుకు చివరి తేది: ఇ-వేలం ప్రారంభం రోజున లేదా ఆలోగా

పై ఆస్తుల తనిఖీ తేది & సమయం: 21-08-2024న మ.02.00 గం. నుండి సా. 05.00 గం.మధ్య

ఆస్తుల తనిఖీ కొరకు సంప్రదించు వివరాలు: ఓం ప్రకాష్, 9949249006

అమ్మకం సవివరమైన నియమ నిబంధనల కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్ అనగా **www.unionbankofindia.co.in** లేదా సర్వీస్ ప్రొవైడర్స్ వెబ్‌సైట్ **https://ebkray.in**లో ఏర్పాటు చేసిన లింక్‌ను రిఫర్ చేయండి. కాగోరు బిడ్డర్లు సవివరమైన నియమ నిబంధనల కాపీని పైన తెలిపిన చిరునామాలో అధీకృత అధికారి నుండి తీసుకొనవచ్చును.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)/ రూల్ 9(1) క్రింద చట్టబద్ధ 30 రోజుల అమ్మకం ప్రకటన.

పైన తెలిపిన తేదీన ఇ-వేలం అమ్మకం నిర్వహించుట గురించి సదరు రుణం యొక్క రుణగ్రహీత/లు మరియు హామీదారు/లకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)/రూల్ 9(1) క్రింద నోటీసుగా కూడా దీనిని పరిగణించవలెను.

ప్రదేశం: హైదరాబాద్
తేది: 25-07-2024
చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

PUBLIC NOTICE

The public in general are hereby informed that my client, Sri Gopanaboina Jaikishan Yadav S/o. Sri G.Narsimha Yadav, R/o. H.No.1-8-35, Seetharampuram, Bowenpally, Secunderabad has entered into sale transaction to purchase the non-agricultural land adm.Ac.2-00gts., in Sy. Nos. 52 & 53, situated at Rampally Village, Keesara Mandal, Medchal-Malkajgiri District; bounded by: North: Land of Sri P.Yella Reddy, South: Neighbours, East: Sy.No.53 of Sri P.Yella Reddy, & West: Rampally to Kareemguda Road from its owner and possessor namely Sri P.Yella Reddy S/o. Late Sidda Reddy R/o. H-No: 1-299/2, Arul Colony, Kapra and intending to get the registered sale deed from him to that effect. If any person/s having any right, title, claim or objection of any nature and manner in respect of the said land shall approach the undersigned with all the original supporting documents within a period of 5 days. Failing which, the said transaction will be completed and no claim or objections of any kind thereafter will be entertained.

Sd/-
(G RAGHUPATHI REDDY)
ADVOCATE
2-2-161/68, Madura Nagar,
Macha Bollaram, Hyderabad-10.
Cell No.9014666699

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PACKERS & MOVERS

★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927.
NT-325893

WATER PROOFING

★**Sree Water Proofing: బిల్డింగ్, శ్లాబ్,** న్యూ బాత్‌రూమ్, సైడ్‌వాల్స్, వాటర్ ట్యాంక్, సంపు, క్రాక్ ఫిల్లింగ్, కెమికల్ కోటింగ్ ఎనీ లీకేజ్ బ్రాండెడ్ కెమికల్స్‌తో చేయబడును. 8497946475.
NT-326046

GOLD FINANCE



★**మీ బంగారం బ్యాంకుల్లోగానీ,** మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739.
NT-325884

CHITS

★**కపిల్ చిట్స్ (Since 44 Years)లో** 25 లక్షలు, 30 లక్షలు, 50 లక్షలు & 1 కోటి రూపాయల చిట్స్ కలవు. Vacant చిట్స్ కలవు. సంప్ర: 8464919899.
NT-326042

OLD AGE HOME

★**త్రినేత్ర హోంకేర్:** వృద్ధులను, పేషెంట్లను, చంటిపిల్లలను, వంట/ఇంటి పని 24 గంటలు చూసుకోవడానికి మీ ఇంటివద్దకే కేర్‌టేకర్స్‌ని పంపబడును, హైదరాబాద్. Ph: 7396857799 / 7396753377.
NT-325772

PLOT FOR SALE



★**వరంగల్ నేషనల్ హైవే ఫేసింగ్ 121** Sq.yds. జస్ట్ 11 లాక్స్ మాత్రమే, నియర్ యాదాద్రి ఆలేర్ మున్సిపాలిటీ, రిసార్ట్ మెంబర్‌షిప్ ఫ్రీ. మోర్ డీటెయిల్స్: 6304274859.
NT-339533

★**షాద్‌నగర్ @ కేశంపేట టౌన్‌లో** DTCP లేఅవుట్‌లో ఫుల్ డెవలప్‌మెంట్స్‌తో 0% ఇంట్రెస్ట్‌తో 40 EMI పద్ధతిలో ఓపెన్ ప్లాట్స్ కలవు. డైరెక్ట్ కంపెనీ ఆఫర్, సైట్ విజిట్ కొరకు సంప్ర: 9949695027.
NT-333829

★**అతి వేగంగా అభివృద్ధి చెందుతున్న వరంగల్** హైవే AIIMS హాస్పిటల్, బీబీనగర్ రైల్వేస్టేషన్‌కు అతి సమీపంలో HMDA Approved మరియు Farm Plots కలవు. Ph: 9885877877.
NT-325757

★**Premium Residential Villa Plots** for Sale Sadashivpet, Bhongiri, Meerkhanpet, Nandi Wanaparty. Call for more Details: 9553147826.
NT-325756

PLOT FOR SALE

★**అతి తక్కువ ధరలో జడ్చర్ల Townకి ఆనుకుని** 50 ఎకరాల ఫాంల్యాండ్ గుంట 4.50 లక్షలు మాత్రమే. అవకాడ మొక్కలతో ఆదాయం పంచి ఇవ్వబడును. Ph: 7396428222.
NT-325754

★**క్లియర్ టైటిల్ కలిగిన HMDA &** DTCP & RERA అప్రూవ్డ్ కలిగిన ప్లాట్స్ & రిసార్ట్ ప్లాట్స్ కొనుగోలు కస్టమర్స్ గారికి ఇదే మా ఆహ్వానం. 7981217883.
NT-339538

★**కొండమడుగు నాగినేనిపల్లి విలేజ్ ఎయిమ్స్** నుండి 5 మినిట్స్ జర్నీలో 100 ఫీట్ రోడ్‌కి ఫార్మ్‌ల్యాండ్ & కాటేజెస్ per మంత్ 8 వేలు రెంటల్ ఇన్‌కమ్. 121 Sq.yds., 242 Sq. yds. (మార్కెటింగ్ పర్సన్స్ కావలెను) సంప్రదించండి: 8106173322, 8367482483.
NT-339539

LAND FOR SALE

★**మన తెలంగాణలో రెండవ హైదరాబాద్‌గా** డెవలప్ అవుతున్న వరంగల్ దగ్గరలో కేవలం 15 లక్షలకే 1/2 ఎకరం భూమి ఎర్రచందనం, శ్రీగంధం మొక్కలతో ఇవ్వబడును. Ph: 9177619716.
NT-327680

FLAT FOR SALE

★**కమర్షియల్ 2BHK, 1129 Sft., వెంకటాద్రి థియేటర్** బ్యాక్ సైడ్, దిల్‌సుఖ్‌నగర్, JNTU నిజాంపేట్ రోడ్‌లో హైటెన్షన్ రోడ్ 2BHK, 1015 Sft., W/F & చైతన్యపురి ఫణిగిరి కాలనీ 2BHK, 980 Sft. Ph: 9550615070.
NT-326033

HOUSES AND FLATS

★**Independent House for** Sale at Banjara Hills, Gated Come. Flat for Sale and Rent at Banjara Hills. 9000755155.
NT-326284

WANTED

★**Recruitment Special Drive: Part** Time/Full Time/Work from Home for Women Entreprenuers, Home Makers, Enterprising Youth. Min. Qual: 10th & Above. Age: 18 & above. Call/Wapp: 7038822751, 9849002972.
NT-327695

CHANGE OF NAME

★**I, S MUDDU KRISHNA, S/o. Soma Sri** Ramulu, R/o. Flat No. 102, SGV Lake View Apartment, RK Puram, Helen Kellers School Lane, Neredmet, Hyderabad-500 056, have Changed My Name to SOMA KRISHNA.
NT-36530

★**I, KASAVAJJULA VENKATA NAGA SRI** LAXMI BHARATHI, D/o. Sri Kasavajjula Venkata Subramanya Sai Vara Prasad and W/o. Sri Penumarty Pavan Kumar employee shall henceforth be known as PENUMARTY BHARATHI for the purpose of correction of Mother's Name in My Son's (PENUMARTY KRISHNA MOHAN) Passport.
NT-326300

CHANGE OF NAME

★**I, MOTHE CHANDRASHEKAR, S/o.** Mothe Bal Reddy, H.No. 4-32/1638/2/38A, 4th Floor, Aditya Nagar, Alwyn Colony, Medchal District-500 072, have Changed My Name to MOTHE CHANDRA SHEKAR REDDY, S/o. Mothe Bal Reddy.
NT-325775

LOST

★**I, VARAYURI ALIVELU MANGAMMA,** W/o. Varayuri Bhagya Rao, R/o. H.No. 3-49/22, Plot No. 23, Anandrao Nagar Colony, Old Alwal, Hyderabad, M.M. District, TS. I have Lost Original Passport bearing No. R5953795, while travelling by Car from Alwal to Neredmet X Road, I went to Xerox Shop for Photocopy. If found, pls. Contact me: 8125500951.
NT-332601

★**I, CHINNAPAGA ALANKRITHA, D/o.** Chinnapaga Ramdas, R/o. 5-53, Shanthi Nagar Colony, Hydershakote (V), Bandlaguda Jagir, Gandipet (M), R.R. Dist.-91, T.S. Lost My Original Passport No. U9203946, while travelling at Hydershakote area. If anyone found, pls. Call: 6301929245.
NT-332601

★**I, KASOJU SUCHITRA, W/o. Kasoju** Srikanth, R/o. H.No. 11-9-263, Street No. 20, Vijayapuri Colony, Kothapet, Saroornagar, R.R. Dist.-500 035. Lost My Original Indian Passport Number: B1381723 on 12/05/2024 at home only. If anybody found, please Cont: 9949996277.
NT-332552

★**I, MOHAMMED MOINUDDIN, S/o. Mohammed** Aminuddin, H.No. 1-7-120, Risala Khurshed Jahi, Musheerabad, Dist. Hyd., TS-500 020. Lost My Original Passport No. P2972059, issued on 18/02/2017 was misplaced by me while I was travelling by Bike on 08/07/2024 from Kalimandir to Golkonda, it was not traced out Inspite of best efforts put in. Finder may Contact: 9391178751, 8074302210.
NT-332551

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-

పూర్తి వివరాలకు: 'నమస్తే తెలంగాణ' ప్రధాన కార్యాలయం, #8-2-603, 1/7, 8 & 9, Krishnapuram, Rd. No.10, Banjara Hills, Hyderabad-34. Cell: 9848077857

సికింద్రాబాద్, సికింద్రాబాద్ : 9182777202
మల్కాజిగిరి, E.C.I.L : 9182777125
అమీర్‌పేట్, మెహిదీపట్నం : 9182777126
ఉప్పల్, తార్నాక : 9182777806
L.B.నగర్, వనస్థలిపురం : 9182777209
దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205

పైసలిచ్చుకో.. పాస్‌పోర్ట్ తీసుకో..

కాసులివ్వకుంటే కొర్రీలు.. తిరస్కరణ

పాస్‌పోర్ట్ వెరిఫికేషన్‌లో పోలీసమ్మ చేతివాటం

విధుల నుంచి తప్పించినా.. తిరిగి అదే బాధ్యతలు

చర్యలు తీసుకోవాలంటూ బాధితుల వినతి

వెంగళరావునగర్, జూలై 25: ముడుపులు ముట్టనిదే ఆ మహిళా కానిస్టేబుల్ పనిచేయదు. కాసులివ్వకుంటే కొర్రీలు పెట్టి దరఖాస్తు తిరస్కరిస్తుంది. పాస్‌పోర్ట్ వెరిఫికేషన్ పేరిట ఆ పోలీసమ్మ చేతివాటం ప్రదర్శిస్తుంది. ఈ తరహా ఆరోపణలతో గతంలో పాస్‌పోర్ట్ వెరిఫికేషన్ విధుల నుంచి తప్పించారు. పెద్దల ఆశీస్సులతో తిరిగి పాస్‌పోర్ట్ వెరిఫికేషన్ పోస్టింగ్ వేయించుకుంది. సంపన్నులు, వీఐపీలు ఎక్కువగా ఉండే ఓ ఠాణా పరిధిలో పనిచేస్తున్న ఈ మహిళా ఎస్బీ కానిస్టేబుల్ తీరు ఇది.

☞ పాస్‌పోర్ట్ కోసం దరఖాస్తు చేసుకున్న ఓ గృహిణి ఇంటికి వెరిఫికేషన్ కోసం ఈ మహిళా కానిస్టేబుల్ వెళ్లింది. అన్ని పత్రాలను పరిశీలించింది. చివరకు అద్దెకు ఉండే వారి అగ్రిమెంట్ లేదా తల్లిదండ్రుల పాస్‌పోర్ట్ ఇవ్వాలని చెప్పి.. అక్కడి నుంచి వెళ్లి పోయింది. పత్రాలు వచ్చిన తర్వాత కానిస్టేబుల్‌కు పలుమార్లు ఆమె ఫోన్ చేసినా స్పందించలేదు. చివరికి ఆ గృహిణి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో.. ఆ మహిళా కానిస్టేబుల్ దారికొచ్చింది. వాట్సాప్‌లో డాక్యుమెంట్లు తెప్పించుకుని పాస్‌పోర్ట్ దరఖాస్తును ఆమోదించింది.

☞ ఒడిశాకు చెందిన ఓ ఉద్యోగి నగరంలో స్థిరపడి.. పాస్‌పోర్ట్ కోసం దరఖాస్తు చేసుకోగా.. అతడి నుంచి లంచం డిమాండ్ చేసింది. తన వద్ద డబ్బు లేదని, జీతం రాలేదని అతడు చెప్పడంతో డాక్యుమెంట్లను తిరిగి ఇచ్చి వెళ్లి పోయింది. అనంతరం ఆ ఫైల్‌ను మరొకరికి బదిలీ చేసి సెలువుపై వెళ్లింది.

☞ దుబాయ్‌లో ఉన్న హైదరాబాద్‌కు చెందిన ఓ కుటుంబంలోని రెండు నెలల బిడ్డకు పాస్‌పోర్ట్ అవసరమైంది. ఇక్కడ బిడ్డకు జన్మనిచ్చిన తల్లి తమ బిడ్డ పాస్‌పోర్ట్ కోసం దరఖాస్తు చేసుకుంది. విచారణ కోసం వచ్చిన మహిళా కానిస్టేబుల్ వారి వద్ద నున్న డాక్యుమెంట్లు సరిగా లేవని, పాస్‌పోర్ట్ ఆఫీస్‌కు వెళ్లాలని అప్లికేషన్‌ను తిరస్కరించింది. పాస్‌పోర్ట్ వ్యవహారం ఆలస్యం కావడంతో దుబాయ్‌లో ఉన్న ఆ చిన్నారి తండ్రి ఇక్కడికి రావాల్సి వచ్చింది. అతడు పాస్‌పోర్ట్ ఆఫీస్‌కు వెళ్లి.. మరోసారి పాస్‌పోర్ట్ కోసం దరఖాస్తు చేసుకోవాల్సి వచ్చింది.

☞ గల్ఫ్ దేశానికి వెళ్లేందుకు పాస్‌పోర్ట్ కోసం దరఖాస్తు చేసుకున్న ఓ వృద్ధుడిని లంచం కోసం పీడించింది. తనవద్ద రూ.300 మాత్రమే ఉన్నాయని ఆ వృద్ధుడు చెప్పగా.. అతడు ఓ కేసులో నిందితుడిగా ఉన్నట్టు రిపోర్ట్ రాసి, పాస్‌పోర్ట్ దరఖాస్తును తిరస్కరించింది. అయితే, కొన్ని సందర్భాల్లో కేసులు ఉన్నా కూడా తాను చూసుకుంటానని చెప్పి డబ్బు తీసుకుంటుంది. తీరా పాస్‌పోర్ట్ తిరస్కరణకు గురై ఫోన్ చేస్తే వారి నంబర్‌ను బ్లాక్ చేస్తుంది.

☞ సినీ పరిశ్రమకు చెందిన ఓ వ్యక్తి అమెరికా వెళ్లేందుకు పాస్‌పోర్ట్ వెరిఫికేషన్ కోసం వెళ్లగా.. సదరు కానిస్టేబుల్ ఓ సివిల్ కేసులో అతడి పేరు ఉన్నట్లు తేలిపింది. పాస్‌పోర్టు కోసం ఆ కేసు అడ్డంకి కాదంటూ.. మరొకరి ఫోన్ పే ద్వారా రూ.2,000 తీసుకుంది. అతడి పాస్‌పోర్ట్ తిరస్కరణకు గురికావడంతో సదరు సినీ పరిశ్రమకు చెందిన వ్యక్తి ఆధారాలతో సహా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం.

☞ గతంలో ఈ కానిస్టేబుల్ వ్యవహారశైలిపై అనేక ఫిర్యాదులు రావడంతో ఉన్నతాధికారులు పాస్‌పోర్ట్ విధుల నుంచి తప్పించారు. ఆ పోలీస్ అధికారి బదిలీ కావడంతో.. లాబీయింగ్ చేసుకుని తిరిగి పాస్‌పోర్ట్ విచారణ బాధ్యతలను దక్కించుకుంది. ఇప్పటికైనా పోలీసు ఉన్నతాధికారులు స్పందించి ముడుపుల మేడమ్‌పై విచారణ జరిపి, చర్యలు తీసుకోవాలని బాధితులు విజ్ఞప్తి చేస్తున్నారు.

నకిలీ పత్రాలు సృష్టించి ఇంటిస్థలం కబ్జా

దుండిగల్, జూలై 25: ఓ మహిళ ఇంటి స్థలానికి సంబంధించిన నకిలీ పత్రాలు సృష్టించడమే కాకుండా.. తమ పేరిట ఏకంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్న మోసగాళ్లను బాచుపల్లి పోలీసులు అరెస్టు చేశారు. ఇన్‌స్పెక్టర్ ఉపేందర్ కథనం ప్రకారం.. కొండాపూర్ నివాసి లాగిశెట్టి జయశ్రీకి నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతినగర్ వాసవి లే అవుట్, సెక్టార్ 4లో 244 చదరపు గజాల ఇంటి స్థలం ఉంది. జయశ్రీ వయోభారం కలిగి ఉండటంతో పాటు సంతానమంతా విదేశాల్లో ఉంటున్నారు. ఇది తెలుసుకున్న కూకట్‌పల్లికి చెందిన సరాయి కృష్ణ (39), నిజాంపేటలోని బృందావన్ కాలనీ నివాసి కమ్మరి కుమార్(45) కలిసి ఆమె ఇంటి స్థలాన్ని కొట్టేయాలని పథకం రచించారు. ఇందుకు సంబంధించిన నకిలీ డాక్యుమెంట్లు సృష్టించారు. అదే సమయంలో జయశ్రీ స్థానంలో వేరే మహిళ (విశాఖకు చెందిన ఎల్.జయశ్రీ) ను పెట్టడంతో పాటు ఈ వ్యవహారానికి సుబ్బారావు అనే వ్యక్తి సహాయం కూడా తీసుకున్నారు. జయశ్రీకి చెందిన ఆధార్ కార్డ్‌లోనూ సదరు విశాఖకు చెందిన మహిళ (ఎల్.జయశ్రీ) ఫొటో పెట్టడంతో పాటు ఆధార్‌పై కూడా మరో నంబర్ నమోదు చేసి 244 గజాల ఇంటి స్థలాన్ని సరాయి కృష్ణ పేరుపై కుత్బుల్లాపూర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. ఈ విషయం తెలియని జయశ్రీ పక్షం రోజుల కిందట తన ఇంటి స్థలానికి సంబంధించిన ఈసీని పరిశీలించగా.. సదరు స్థలం యజమాని పేరు సరాయి కృష్ణగా రావడంతో కంగుతిన్నది. జూన్ ఒకటిన సరాయి కృష్ణకు రిజిస్ట్రేషన్ అయినట్టు గుర్తించింది. బాధితురాలు ఈ నెల 23న బాచుపల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసిన పోలీసులు.. నిందితులను అదుపులోకి తీసుకుని విచారించగా అసలు విషయం వెల్లడించారు. నిందితులు సరాయి కృష్ణ, కమ్మరి కుమార్‌ను గురువారం అరెస్ట్ చేశారు. మిగతా ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

రేవ్ పార్టీలో కొకైన్, విదేశీ మద్యం కలకలం

1.5 లక్షల విలువ చేసే మత్తు పదార్థాలు సీజ్



మాదాపూర్, జూలై 25: రేవ్ పార్టీలో కొకైన్‌తో పాటు విదేశీ మద్యం, ఎండీఎంఏ, ఓజీ కుష్ మాదక ద్రవ్యాలను వినియోగించడంతో రాష్ట్ర ఎక్సైజ్ శాఖ టాస్క్‌ఫోర్స్ అధికారులు దాడులు నిర్వహించి, నిందితులను అరెస్టు చేశారు. శేరిలింగంపల్లి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్‌లో రాష్ట్ర ఎన్‌ఫోర్స్‌మెంట్ జాయింట్ కమిషనర్ కె.వై. ఖురేషి, ఎస్‌టీఎఫ్ సూపరింటెండెంట్ ప్రదీప్‌రావు గురువారం విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. బేగంపేటకు చెందిన నాగరాజు యాదవ్ (31) ఆధ్వర్యంలో మాదాపూర్‌లోని సైబర్ టవర్ వెనుకాల ఉన్న క్లౌడ్ 9 హోమ్స్ సర్వీస్ అపార్ట్‌మెంట్స్‌లో జన్మదిన వేడుకల సందర్భంగా రేవ్ పార్టీని నిర్వహించారు. ఈ నెల 12న నాగరాజు యాదవ్ తన స్నేహితులతో కలిసి గోవా నుంచి 3 గ్రాముల కొకైన్ తెచ్చి, మోకిలకు చెందిన నితిన్ (24) కు అందించాడు. ఇదిలా ఉండగా.. బేగంపేటకు చెందిన సాయికుమార్ యాదవ్ (27) విదేశాల నుంచి మద్యం తీసుకువచ్చాడు. బంజారాహిల్స్‌కు చెందిన సీహెచ్. కిశోర్ (28) రేవ్ పార్టీకి కొరకు సర్వీస్ అపార్ట్‌మెంట్ బుక్ చేశాడు. ఈ రేవ్ పార్టీలో విదేశీ మద్యంతో పాటు కొకైన్, ఎండీఎంఏ, ఓజీ కుష్ మత్తు పదార్థాలను అందుబాటులో ఉంచారు. ఈ నెల 24న అర్ధరాత్రి రాష్ట్ర ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ కమలాసన్‌రెడ్డి, జాయింట్ కమిషనర్ కేవై. ఖురేషికి అందిన విశ్వసనీయ సమాచారం మేరకు రాష్ట్ర ఎస్‌టీఎఫ్ సూపరింటెండెంట్ ప్రదీప్ ఆదేశాలు జారీ చేయగా.. ఎస్ఐలు బాలరాజ్, సంధ్యతో కలిసి రేవ్ పార్టీపై దాడి చేశారు. పార్టీలో సుమారు 20 మంది ఉండగా.. 14 మంది యువకులు, ఆరుగురు యువతులను అదుపులోకి తీసుకున్నారు. రేవ్ పార్టీ నిర్వహించిన నాగరాజు యాదవ్‌తో పాటు మత్తుపదార్థాలు సరఫరా చేసిన మరో నలుగురు సాయికుమార్ యాదవ్, ఇమాన్యుల్, సీహెచ్. కిశోర్, నితిన్‌ను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు. వారి వద్ద నుంచి రూ.1.50 లక్షల విలువ చేసే మత్తు పదార్థాలు, మద్యం, వాహనం సీజ్ చేశారు.

ఎంతటివారైనా ఉపేక్షించం: చైర్మన్ ముత్తినేని వీరయ్య

మలక్‌పేట, జూలై 25: మలక్‌పేటలోని అంధ బాలికల వసతి గృహ పాఠశాలలో 8 ఏండ్ల బాలికపై జరిగిన లైంగికదాడి ఘటనలో నిందితులు ఎంతటివారైనా ఉపేక్షించబోమని, కఠిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర వికలాంగుల సహకార సంస్థ చైర్మన్ ముత్తినేని వీరయ్య తెలిపారు. గురువారం మలక్‌పేటలోని అంధ బాలికల వసతిగృహ పాఠశాలను సందర్శించిన ఆయన జరిగిన దుర్ఘటనపై తీవ్ర విచారాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ.. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరుగుతున్నదని, అధికారుల పర్యవేక్షణ లోపం గాని, నిర్లక్ష్యం గానీ, ఇతరత్రా ఎలాంటి కారణాలున్నా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇలాంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా తక్షణమే చర్యలు చేపడుతామన్నారు. బాలికల వసతిగృహాల్లో పూర్తి స్థాయి సిబ్బంది మహిళలనే నియమిస్తామని తెలిపారు. బాలికల సేఫ్టీ, సెక్యూరిటీ విషయంలో 24 గంటలూ పర్యవేక్షణ ఉండేలా తగిన చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా.. బాధిత బాలికకు మెరుగైన వైద్యం అందించి, వారి కుటుంబానికి అండగా ఉంటామన్నారు.

డిపార్ట్‌మెంటల్ విచారణ చేసిన ఎండీ శైలజ

మలక్‌పేటలోని వసతిగృహ పాఠశాలను సందర్శించిన రాష్ట్ర వికలాంగుల సంక్షేమ శాఖ మేనేజింగ్ డైరెక్టర్ శైలజ, ఏడీ రాజేందర్‌తో కలిసి శాఖా పరమైన విచారణ నిర్వహించారు. అదేవిధంగా.. హైదరాబాద్ జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి శ్రీనివాస్ కూడా వసతిగృహాన్ని సందర్శించి పూర్తి వివరాలు తెలుసుకున్నారు.

వసతిగృహ వార్డెన్ సస్పెండ్..

8 ఏండ్ల బాలికపై జరిగిన ఘటనలో తీవ్ర నిర్లక్ష్యం వహించిన ఇన్‌చార్జి వార్డెన్ స్వప్నను సస్పెండ్ చేశారు. ఈ ఘటనపై తీవ్ర విచారాన్ని వ్యక్తం చేసిన మంత్రి సీతక్క, నిర్లక్ష్యంగా వ్యవహరించిన హాస్టల్ వార్డెన్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని ఆదేశించారు. దీంతో అధికారులు సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. సైదాబాద్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణ, సరూర్‌నగర్ హాస్టల్, అంధ బాలికలు వసతిగృహాన్ని సందర్శించి సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు.

అగ్నిప్రమాదంపై మానవ హక్కుల కమిషన్‌లో ఫిర్యాదు

సుల్తాన్‌బజార్, జూలై 25: జియాగూడ వెంకటేశ్వర కాలనీలో జరిగిన అగ్నిప్రమాదం ఘటనపై మానవ హక్కుల కమిషన్‌లో న్యాయవాది ఇమ్మానేని రామారావు గురువారం ఫిర్యాదు చేశారు. మానవ హక్కుల కమిషన్ కేసు నమోదు చేసి, విచారణ చేపట్టింది. ప్రతివాదులుగా నగర పోలీస్ కమిషనర్, జీహెచ్ఎంసీ కమిషనర్‌ను పేర్కొన్నారు. మృతుల కుటుంబానికి రూ.25 లక్షల పరిహారం చెల్లించాలని కోరారు.

बैंक ऑफ़ बड़ौदा | బ్యాంక్ ఆఫ్ బరోడా

నాచారం బ్రాంచ్
డి.నెం.4-1-13/1, ప్లాట్ నెం.148, స్నేహపురి కాలనీ, నాచారం మెయిన్ రోడ్, నాచారం, హైదరాబాద్-500076, తెలంగాణ.

[వార్తా పత్రికలలో ప్రచురణ కొరకు సంక్షిప్త అమ్మకం ప్రకటన]

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన
''అనుబంధం-IV-A [రూల్ 6(2) మరియు 8(6) నిబంధన చూడండి]''

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 6(2) & 8(6) నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కోసం ఇ-వేలం అమ్మకం ప్రకటన.

దిగువ తెలిపిన ఖాతా/లలో బకాయిలను రాబట్టుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/చార్జ్ చేసిన, **బ్యాంక్ ఆఫ్ బరోడా,** సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారిచే స్వాధీనం చేసుకోబడిన దిగువ వివరించిన స్థిరాస్తి **''ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా'', '' ఏది ఉంటే అది'' మరియు ''అక్కడ ఏమున్నదో అదే''** ప్రాతిపదికన విక్రయించబడుతుందని ముఖ్యంగా రుణగ్రహీత(లు), తనఖాదారు (లు) & హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయడమైనది. రుణగ్రహీత/లు/తనఖాదారు/లు/హామీదారు/లు/సెక్యూర్డ్ అస్సెట్స్/బకాయిలు/రిజర్వు ధర/ఇ-వేలం తేదీ & సమయం, బయానా మరియు బిడ్ పెంపుదల మొత్తం వివరాలు దిగువ తెలియజేయబడినవి:

క్రమ సం./లాట్ సం.	రుణగ్రహీత/లు/హామీదారు/లు/తనఖాదారు/లు పేరు & చిరునామా	ఏవైనా తెలిసిన తాకట్టు రుణభారాలతో స్థిరాస్తి సంక్షిప్త వివరణ తెలియజేయండి, (శ్రీ కడియం మల్లికార్జున్ మరియు శ్రీమతి పొట్టే అనుపమ ద్వారా తనఖా పెట్టబడినది	బకాయి మొత్తం	ఇ-వేలం తేదీ & సమయం (1) ఇ-వేలం ప్రారంభ సమయం నుండి ముగింపు సమయం (2)	రిజర్వు ధర, బయానా, బిడ్ పెంపుదల మొత్తం	స్వాధీనత స్థితి (నిర్మాణాత్మక/భౌతిక)
1	**1. M/s. సాయి నిత్య కన్‌స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్,** ఫ్లాట్ నెం.204, సాయి గణేష్ నిలయం, రోడ్ నెం.1ఎ, ప్రశాంతి హిల్స్, మధురానగర్ ఆర్చ్ దగ్గర, నిజాంపేట్, కుత్బుల్లాపూర్, కెవి రంగారెడ్డి, హైదరాబాద్-500090, **2. శ్రీ కడియం మల్లికార్జున్ డైరెక్టర్, హామీదారు,** ఫ్లాట్ నెం.204, సాయి గణేష్ నిలయం, రోడ్ నెం.1ఎ, ప్రశాంతి హిల్స్, మధురానగర్ ఆర్చ్ దగ్గర, నిజాంపేట్, కుత్బుల్లాపూర్, కెవి రంగారెడ్డి, హైదరాబాద్-500090, **3. శ్రీమతి పొట్టే అనుపమ డైరెక్టర్, హామీదారు,** ఫ్లాట్ నెం.204, సాయి గణేష్ నిలయం, రోడ్ నెం.1ఎ, ప్రశాంతి హిల్స్, మధురానగర్ ఆర్చ్ దగ్గర, నిజాంపేట్, కుత్బుల్లాపూర్, కెవి రంగారెడ్డి, హైదరాబాద్-500090,	హైదరాబాద్-500090, కెవి రంగారెడ్డి, కుత్బుల్లాపూర్, నిజాంపేట్, మధురానగర్ ఆర్చ్ దగ్గర, ప్రశాంతి హిల్స్, రోడ్ నెం.1ఎ, ప్లాట్ నెం.111, సాయి గణేష్‌నిలయం, ఫ్లాట్ నెం.204 రిజిస్టర్డ్ మార్ట్‌గేజ్, **సరిహద్దులు: ఉత్తరం:** మెట్లు, కారిడార్, **దక్షిణం:** ఖాళీ, **తూర్పు:** ఖాళీ, **పశ్చిమం:** ఖాళీ.	11.12.2023 నాటికి **రూ. 49,51,396.94** నలభై తొమ్మిది లక్షల యాభై ఒక్క వేల మూడు వందల తొంభై ఆరు రూపాయల తొంభై నాలుగు పైసలు మాత్రమే) + 12.12.2023 నుండి తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు	ఇ-వేలం తేది: 06.09.2024 ఇ-వేలం ప్రారంభ సమయం: 10.00 గం నుండి ముగింపు సమయం: 18.00 గం. వరకు	రిజర్వు ధర : రూ. 50,00,000/- బయానా : రూ. 5,00,000/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 25,000/-	భౌతిక స్వాధీనం

ఆస్తి తనిఖీ తేది & సమయం 29.07.2024 నుండి 05.09.2024న 16.00 గం.ల నుండి 18.00 గంటల వరకు

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు **https://www.bankofbaroda.in/e-auction.html** మరియు **https://ebkray.in**లో ఏర్పాటు చేయబడిన లింక్‌ను చూడగలరు. కాగోరు బిడ్డర్లు అధీకృత అధికారిని టెలిఫోన్: 040-27159002, **మొబైల్ నెం. 7993316561**పై కూడా సంప్రదించవచ్చును.

తేది: 25-07-2024, ప్రదేశం: నాచారం
సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా

రికవరీ చేసిన ఫోన్లను యజమానులకు అందజేసిన పోలీసులు

సీఈఐఆర్‌తో సెల్‌ఫోన్‌ల జాడ

చోరీకి గురైన 345 సెల్‌ఫోన్లు రికవరీ

సిటీబ్యూరో, జూలై 25 (నమస్తే తెలంగాణ): చోరీకి గురైన 345 సెల్‌ఫోన్లను సైబరాబాద్ క్రైమ్ విభాగం పోలీసులు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా గుర్తించి, రికవరీ చేశారు. ఫోన్‌లు చోరీకి గురికాగానే వాటి యజమానులు పోలీసులకు ఫిర్యాదు చేయవచ్చని, నేరుగా కూడా సీఈఐఆర్ పోర్టల్‌లో వివరాలు నమోదు చేయవచ్చని సైబరాబాద్ క్రైమ్ డీసీపీ కె.నర్సింహా తెలిపారు. డీసీపీ కథనం ప్రకారం.. గడిచిన 30 రోజుల్లో కమిషనరేట్ పరిధిలో పలువురి సెల్‌ఫోన్లు చోరీకి గురయ్యాయి. బాధితులిచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. సీఈఐఆర్ పోర్టల్ ద్వారా చోరీకి గురైన సెల్‌ఫోన్లను గుర్తించారు. ఇందులో భాగంగా గత 30 రోజుల్లో చోరీకి గురైన 345 సెల్‌ఫోన్లను రికవరీ చేసి, గురువారం కమిషనరేట్‌లోని సమావేశ మందిరంలో సంబంధిత యజమానులకు అందజేశారు. ఎవరైనా సెల్‌ఫోన్‌ను పోగొట్టుకున్నా.. లేదా చోరీకి గురైనా వెంటనే స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయాలని, లేదా సీఈఐఆర్ పోర్టల్‌లో నేరుగా కూడా రిపోర్ట్ చేయవచ్చన్నారు. పెద్ద మొత్తంలో సెల్‌ఫోన్లను రికవరీ చేసిన క్రైమ్ ఏసీపీ కలింగరావు, ఐటీసెల్ ఇన్‌స్పెక్టర్ జగదీశ్వర్‌ను ఈ సందర్భంగా డీసీపీ అభినందించారు. సెల్‌ఫోన్‌లు రికవరీ చేసి అప్పగించడంతో బాధితులు సైతం సంతోషం వ్యక్తం చేశారు.

బోగస్ రీఫండ్ క్లెయిమ్స్ చేయరాదు

ఈ నెల 31 లోపు ఐటీఆర్ సమర్పించాలి

సిటీబ్యూరో: పన్ను చెల్లింపు దారులు ఎలాంటి తప్పుడు క్లెయిమ్స్ చేయరాదని, నిబంధనల మేరకు ఐటీఆర్ (ఇన్‌కమ్ టాక్స్ రిటర్న్స్) ఫైలింగ్ చేయాలని ఆదాయపన్ను శాఖ జాయింట్ కమిషనర్ ఆశిష్ కుమార్ శుక్లా సూచించారు. గురువారం ఆదాయ పన్ను శాఖ అధికారులు జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో జీహెచ్ఎంసీలోని వివిధ విభాగాల డ్రాయింగ్ అండ్ డిస్బర్సింగ్ అధికారులు, జోనల్, సర్కిల్ అధికారులు, ఎస్టాబ్లిష్‌మెంట్ క్లర్కులకు ఐటీఆర్ ఫైలింగ్, టాక్సీ చెల్లింపుదారుల బాధ్యతలు, పన్ను ఎగవేత, తప్పుడు రీఫండ్ క్లెయిమ్స్‌పై ఐటీ నిబంధనల మేరకు చర్యలు, ఇన్‌కమ్ ఫైలింగ్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆశిష్ కుమార్ శుక్లా మాట్లాడుతూ.. ఇన్ కమ్ ఫైలింగ్‌లో అన్ని రకాల ఆదాయ వివరాలు ఇవ్వాలని, మినహాయింపులు, డిడక్షన్స్‌కు సంబంధించిన డాక్యుమెంట్స్ డీడీఓకు సమర్పించాలన్నారు. ఐటీఆర్ ఫైలింగ్ చేసేటప్పుడు క్రాస్ చెక్ చేసుకోవాలని సూచించారు. ఐటీఆర్‌ను ఈ నెల 31వ తేదీ లోపు సమర్పించాలని, ఐటీఆర్ సమర్పణలో డాక్యుమెంటేషన్ ప్రాపర్‌గా సమర్పించాలన్నారు. ఉద్యోగులకు సంబంధించి టోటల్ ఇన్ కమ్, డిడక్షన్స్ తదితర వివరాలు పూర్తిగా ఆయా డీడీఓలు పరిశీలించాలన్నారు. ప్రాపర్‌గా ఐటీఆర్ ఫైలింగ్ చేసి సమర్పించాలని సూచించారు. ఏవేని సందేహాలు ఉన్నట్లయితే బషీర్‌బాగ్‌లోని తమ కార్యాలయానికి నేరుగా వచ్చి తమ సందేహాలు నివృత్తి చేసుకోవచ్చని ఆశిష్ కుమార్ శుక్లా తెలిపారు. అనంతరం పలువురు అధికారులు, ఉద్యోగులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పి.. సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ అడిషనల్ కమిషనర్లు నళిని పద్మావతి, గీతా రాధిక, చీఫ్ ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ ఆఫీసర్ వెంకటేశ్వర రెడ్డి, ఆదాయ పన్ను శాఖ అధికారులు వేణుగోపాల్, వందన, జీహెచ్ఎంసీ వివిధ విభాగాల అధికారులు, జోనల్, సర్కిల్ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

భవన యజమాని అరెస్టు

కార్వాన్, జూలై 25: జియాగూడలోని వెంకటేశ్వరనగర్ కాలనీలో మంగళవారం అర్ధరాత్రి ఫర్నీచర్ గోదాంలో జరిగిన అగ్ని ప్రమాదం ఘటనపై కేసు నమోదు చేసిన కుల్సుంపుర పోలీసులు గురువారం భవన యజమాని ధనుంజయ్ బన్సాల్‌ను అరెస్టు చేశారు. ఈ ప్రమాదంలో ఒక కుటుంబంలోని తండ్రి, కూతురు మృతి చెందగా.. మృతుడి భార్య, చిన్న కూతురు ఉస్మానియాలో చికిత్స పొందున్న విషయం తెలిసిందే. ప్రమాదం జరిగిన భవనానికి ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు లేవని, భద్రతా చర్యలు చేపట్టకుండానే ఫర్నీచర్ తయారీ కేంద్రం, గోదాం నిర్వహిస్తున్నారని ఇన్‌స్పెక్టర్ రామస్వామి తెలిపారు. నాగరాణి, ఆమె కూరుతు హరిణి చికిత్స పొందుతున్నట్లు తెలిపారు.

కరెంటు పోల్‌ను ఢీకొన్న కారు

ఇద్దరి మృతి, మరో ఇద్దరికి గాయాలు

ఎల్బీనగర్, జూలై 25: అతివేగంతో కారును నడిపి.. కరెంటు స్తంభానికి ఢీకొట్టడంతో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. మరో ఇద్దరు గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. సరూర్‌నగర్ పోలీసుల కథనం ప్రకారం.. హైదరాబాద్ శాస్త్రీపురం కింగ్ కాలనీకి చెందిన మహ్మద్ అద్నన్ (19), తన స్నేహితులు సయ్యద్ సోఫిన్ (20), మహ్మద్ యాసిర్ (20), అబ్దుల్ మావియా (19) కలిసి ఇన్నోవా వాహనంలో బుధవారం రాత్రి పన్నెండున్నర గంటల సమయంలో కర్మన్‌ఘాట్ నుంచి ఐఎస్ సదన్ వెళ్తున్నారు. కారును అబ్దుల్ మావియా డ్రైవింగ్ చేస్తున్నాడు. కారు అతివేగంతో అదుపుతప్పి చంపాపేట వద్ద కరెంటు పోల్‌కు ఢీకొట్టింది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన మహ్మద్ అద్నన్, సోఫిన్, యాసిర్, మావియాను సమీపంలోని ఓనస్ హాస్పిటల్‌కు తరలించారు. పరిశీలించిన డాక్టర్లు అద్నన్, సోఫిన్ మరణించినట్టు తెలిపారు. గాయాలతో ఉన్న యాసిర్, మవియా చికిత్స పొందుతున్నారని సరూర్‌నగర్ ఇన్‌స్పెక్టర్ సైదిరెడ్డి తెలిపారు.